గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న సీఐ వేణు

ప్రతిఒక్కరూ భక్తిభావంతో ఉండాలి : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్ : ప్రతి ఒక్కరూ దేవుడిపై భక్తి కలిగి ఉండాలని, అప్పుడే ఎదుటి వారిపట్ల దయ, ప్రేమ కలుగుతాయని సీఐ జీ వేణు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో లక్ష్మి గణపతి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ఆయన పూజలు నిర్వహించారు. వ్యాపారవేత్త కొత్తపల్లి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, దుర్గారాం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెసరు సారయ్య, మేడారపు రాజు, పెండ్యాల నర్సయ్య, దిడ్డి యాదగిరి, గడ్డం విష్ణు, కుసుమ సంపత్, అంజయ్య, సమ్మయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 11 : సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తులలో ఉన్నవారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారం, ఇతర సెలవు దినాల్లో తరగతులకు హాజరై ఉన్నత విద్యార్హతలు పొందాలని కోరారు. అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్ల సూచనల మేరకు ఆన్‌లైన్‌లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలని తెలిపారు. అక్టోబర్ 3వ తేదీ వరకు ప్రవేశం పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రాజేందర్, భూపతి, చంద్రశేఖర్‌రావు, లింగం, అనిత, నిర్మల, సందీప్, సతీశ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి : కలెక్టర్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 11 : జిల్లాలో ఓటరు జాబితా సవరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఓటరు సవరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. గత నెల ఆగస్టు 20వ తేదీ నుంచి బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ వెళ్లి ఓటరు ధృవీకరణ నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 29న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటరు జాబితా విడుదల, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. 2025 జనవరి 1వ తేదీ వరకు ఓటరు జాబితా సవరణతో పాటు 18 ఏళ్ల నిండిన యువతకు ఓటు హక్కు కల్పిస్తూ జాబితా రూపకల్పన ఉంటుందన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 11 : పౌష్టికాహారంతోనే బాలికలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో విజయశ్రీ, ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి చదువుచున్న బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారంపై వారు అవగాహన కల్పించారు. పోషక పదార్థాలు తీసుకోవడం ద్వారా రక్త హీనత తగ్గుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన సానిటరీ నాప్‌కిన్స్ వినియోగిస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నర్సింగరావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్, కామారెడ్డిగూడెం ఉపాధ్యాయురాలు నిహారిక, అంగన్‌వాడీ టీచర్లు మారెడుపాక రాణి, గాదె సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు నాప్‌కిన్స్ పంపిణీ

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థినులకు కామారెడ్డిగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న నిహారిక తన స్నేహితుల సహకారంతో ఉచితంగా నాప్‌కిన్స్ పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతపై సూచనలు చేశారు..

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న ఫ్లోరెన్స్

:అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న టీచర్లు

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 10 : జనగామ పట్టణంలోని ఒకటో వార్డు అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ జీ అనిత మాట్లాడుతూ చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అనుబంధ ఆహారం ఇవ్వడానికి అన్నప్రాసన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు, మాతృమూర్తులందరికీ వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జీ అంజమ్మ, బీ అనంతలక్ష్మి, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే భోజనం నాణ్యత ఉండేలా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కోమల్ల అంగన్‌వాడి కేంద్రంతోపాటు గోవర్ధనగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు, స్టాక్ రిజిస్టర్‌తోపాటు అదనపు తరగతుల గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారంపై అవగాహన ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఫాతిమా బేగం, సుప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆత్మకూరు/పరకాల (నడికూడ) : ఆత్మకూరు మండలం చౌళ్ల పల్లి గ్రామానికి చెందిన ఏడుగురు పేకాడుతుండగా బుధవారం రాత్రి అరెస్టు చేసినట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. చౌళ్లపల్లి శివారులో దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఏడు సెల్ ఫోన్లు, రూ.10,860 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే, నడికూడ మండలంలోని రామకృష్ణపురంలో కూడా పేకాడుతున్న ఏడుగురిని పట్టుకుని వారి నుంచి రూ.14,050, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. అరెస్టయిన వారిలో ఎరుకల మహేందర్, ఎరుకల రాజు, పెండ్లి మహేందర్, పెండ్లి దేవేందర్, నల్ల దేవేందర్, గాజ కిరణ్, పెండ్లి తిరుపతి ఉన్నారు.

దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

హసన్‌పర్తి, సెప్టెంబర్ 11 : అక్రమంగా భూమిలోకి ప్రవేశించి దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ చేరాలు తెలిపారు. ముచ్చర్లకు చెందిన ఆకుల వినయ్‌కుమార్ హసన్‌పర్తి శివారులోని సర్వే నంబర్183లో 487.16 గజాల భూమిని ఆకుల శశి కుమార్ వద్ద 2022 లో కొనుగోలు చేశాడు. కాగా, ఇదే గ్రామానికి చెందిన గొర్రె రమేశ్, అతడి కుమారుడు ప్రసన్న, మరికొంత మంది అక్రమంగా వినయ్‌కుమార్ భూమిలోకి ప్రవేశించి, అక్కడ పను లు చేస్తున్న వ్యక్తులపై దౌర్జన్యం చేసి, బెదిరించారు. గతంలో కూడా ఈ విషయంలో గొర్రె రమేశ్‌పై కేసు నమోదైనట్లు బాధితుడు తెలిపారు. ఈ భూమిపై కోర్టులో ఇంజెక్షన్ ఆర్డర్ పొందానని పేర్కొన్నాడు. దీంతో వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రఘునాథపల్లి తహసీల్దార్‌గా ఎండీ మోహ్సిన్

రఘునాథపల్లి, సెప్టెంబర్ 11: ఎస్సారెస్పీ భూసేకరణ రెండో యూనిట్లో నయాబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎండీ మోహ్సిన్‌కు తహసీల్దార్‌గా పదోన్నతి లభించింది. ఈ నేపథ్యంలో మోహ్సిన్‌ను రఘునాథపల్లి మండలానికి నియమిస్తూ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తహసీల్దార్‌గా బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన పురం యుగేందర్ గత నెల 31న ఉద్యోగ విరమణ పొందిన విషయం తెలిసిందే.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 11 : జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో బుధవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలు ముగిశాయి. అండర్ 14, 16, 18, 20 ఏళ్ల బాల బాలికల జట్లుగా 30 మంది క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఎంపిక చేసినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని 50 పాఠశాలల నుంచి 700 మంది క్రీడాకారులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి వంచ చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి ఆవుల అశోక్, పీడీలు కిషన్, శ్రీనివాస్, సుక్కమ్మ, హనుమంతరావు, కిరణ్, రవీంద్రప్రసాద్, దేవ్ సింగ్, శ్రీదేవి, సోమ్మల్లు, రాజు, సురేశ్, దిలీప్, మాధవి, మంజుల, హేమలత, అథ్లెటిక్స్ శిక్షకుడు రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామ సింహానికి ఎంత కష్టం..

పాల డబ్బాలో తల ఇరుక్కపోయిన శునకం

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 11 : పాలు తాగి కడుపు నింపుకుందామనుకున్న శునకం తల అందులోనే ఇరుక్కుపోయింది. దీంతో అది నానా తంటాలు పడింది. మండలంలోని తాటికొండ శివారులో పాల డబ్బాలో తల ఇరుక్కపోయి రోడ్డు వెంట వెళ్తున్న శునకం బుధవారం 'నమస్తే తెలంగాణ' కెమెరాకు చిక్కింది. స్థానికులు గ్రామ సింహానికి ఎంత కష్టం వచ్చిందని వ్యాఖ్యానిం చారు.

చిల్పూరులో ఎస్‌బీఐ బ్రాంచి ఏర్పాటుకు కృషి : కడియం

రైతులతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

హనుమకొండ, సెప్టెంబర్ 11: చిల్పూరు మండల పరిధిలో త్వరలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచి ఏర్పాటుకు కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం హనుమకొండలోని తన నివాసంలో చిల్పూరు మండలానికి చెందిన రైతులు ఎమ్మెల్యేను కలిశారు. శ్రీహరి మాట్లాడుతూ రైతుల అవసరాలకు తగినట్లు మండలంలోని మల్కాపూర్‌లో ఇండియన్ బ్యాంకు అధికారులు పని చేయడం లేదని పేర్కొన్నారు. త్వరలోనే ఎస్‌బీఐ బ్రాంచి ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆయన వివరించారు.

పడేసిన బ్లూచిప్

సెన్సెక్స్ 398, నిఫ్టీ 122 పాయింట్ల పతనం

ముంబై, సెప్టెంబర్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాలోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్ప కూలడంతో ప్రారంభంలో లాభపడిన సెన్సెక్స్ చివర్లో భారీగా నష్టపోయింది. అటు నిఫ్టీ తన 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది. టాటా మోటర్స్, రిలయన్స్, ఎల్ అండ్‌టీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 398.13 పాయింట్లు కోల్పోయి 81,523.16 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 122.65 పాయింట్లు కోల్పోయి 24,918.45 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లో టాటా మోటర్స్ అత్యధికంగా 6 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా నష్టపోయాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ దిగువకు పడిపోయినప్పటికీ ఆసియా మార్కెట్లలో కరెక్షన్ జరిగిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రంగాలవారీగా ఆయిల్ అండ్ గ్యాస్ 2.25 శాతం, మెటల్ 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం, ఆటో 1.17 శాతం, కమోడిటీస్ 1.14 శాతం, టెలికం రంగ షేర్లు కుదేలయ్యాయి.

వాణిజ్య

2 రోజుల్లో 1,000 అప్

మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: బంగారం మళ్లీ ప్రియమవుతున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌కావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో గడిచిన రెండు రోజుల్లో పుత్తడి ధర రూ.1,000 ఎగబాకింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం ధర మరో రూ.500 పెరిగి రూ.74,600 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.74,100గా ఉన్నది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. పారిశ్రామికవర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఉండటంతో కిలో వెండి రూ.500 అధికమై రూ.85 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 22 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.380 అధికమై రూ.67,150కి చేరుకోగా, 24 క్యారెట్ ధర రూ.410 ఎగబాకి రూ.73,250కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.500 ఎగబాకి రూ.91,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 2,550.90 డాలర్లు పలుకగా, వెండి 29.11 డాలర్లకు చేరుకున్నది.

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

క్యూనీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూనీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికితీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కెసీపీ సిమెంట్స్, హెఏఎల్, మిధాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్శిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణారావులు కూడా మాట్లాడారు.

మళ్లీ భారత్‌కు ఫోర్డ్?

న్యూఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 11: భారతీయ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన అగ్రరాజ్యం ఆటో దిగ్గజం ఫోర్డ్.. త్వరలోనే రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. ఆ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ రాష్ట్రంతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగించాలని, చెన్నైలోని ప్లాంట్‌ను తిరిగి తెరవాలని స్టాలిన్ కోరారు. ఈ మేరకు తమిళనాడు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఫోర్డ్ పునరాగమనంపై తిరిగి అంచనాలు ఏర్పడుతున్నాయి. కాగా, 2021లో భారతీయ మార్కెట్ నుంచి ఫోర్డ్ వైదొలగిన విషయం తెలిసిందే. భారీ నష్టాలతోనే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. అంతేగాక చెన్నైలోని తమ ప్లాంట్‌నూ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు అమ్మాలనుకున్నది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో కొత్త ప్రణాళికలకు శ్రీకారం కూడా చుట్టింది. అయితే మళ్లీ పెద్దగా కదలికలేవీ లేక పోవడంతో ఫోర్డ్ రాక సందిగ్ధంలో పడింది. కానీ స్టాలిన్ అభ్యర్థనకు ఫోర్డ్ నుంచి సానుకూల స్పందనే వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఫోర్డ్‌పై మళ్లీ ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. ఇదిలావుంటే చెన్నై ప్లాంట్‌లో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ)ను తయారు చేసేందుకు ఫోర్డ్ ఆసక్తితో ఉన్నట్టు సమాచారం. 1990లో ఫోర్డ్.. భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2019లో మహీంద్రా అండ్ మహీంద్రాతో జట్టు కట్టినా కలిసిరాలేదు. కరోనా పరిస్థితుల నడుమ పూర్తిగా దేశీయ మార్కెట్‌కు దూరమైంది.

ఎంజీ మోటర్ సరికొత్త ఈవీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఎంజీ మోటర్.. దేశీయ మార్కెట్లోకి మరో ఈవీని పరిచయం చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 38 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్, 8.8 ఇంచుల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ చార్జింగ్, ఆటోమేటిక్ ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగ్, ట్రైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 3.3 కిలోవాట్ల ఏసీ చార్జర్ 13.8 గంటల్లో బ్యాటరీ చార్జింగ్ కానుండగా, 7.4 కిలోవాట్ల బ్యాటరీ 6.5 గంటల్లో, 50 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జర్ కేవలం 55 నిమిషాల్లో పూర్తిగా రీచార్జికానున్నది. టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 400, టాటా పంచ్‌లకు పోటీగా ఈ మాడల్‌ను ప్రవేశపెట్టింది.

30 కోట్ల నీరవ్ ఆస్తులు జప్తు

పీఎన్‌బీ కేసులో తాజాగా అటాచ్ చేసిన ఈడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: నీరవ్ మోదీకి చెందిన మరో రూ.29.75 కోట్ల విలువైన ఆస్తుల్ని జప్తు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2 బిలియన్ డాలర్ల (డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి విలువలో దాదాపు రూ.17 వేల కోట్లు) పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణంలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ప్రధాన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన మేనమామ, రత్నాల వ్యాపారి మెహుల్ చోక్సీ సైతం కీలక నిందితుడే. ఇక ఈ వ్యవహారంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ.. ఇప్పటిదాకా దేశ, విదేశాల్లోని రూ.2,596 కోట్ల విలువైన నీరవ్ ఆస్తుల్ని అటాచ్ చేసింది. కాగా, తాజా జప్తులో బ్యాంక్ డిపాజిట్లు, భూమి, భవనాలున్నట్టు ఓ ప్రకటనలో ఈడీ పేర్కొన్నది. పీఎన్‌బీ మోసం నేపథ్యంలో నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలు దేశం విడిచి పరారైపోగా.. నీరవ్ ఇప్పుడు బ్రిటన్ జైలులో ఉన్నాడు. అతని అప్పగింత కోసం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ విశ్వ ప్రయత్నాలనే చేస్తున్నది. ముంబైలోని బ్రాడీ హౌజ్ పీఎన్‌బీ శాఖ కేంద్రంగా ఈ కుంభకోణం జరిగింది. బ్యాంక్ ఉన్నతాధికారులతో కలిసి నకిలీ/మోసపూరిత ఎల్‌వోయూలతో నీరవ్, చోక్సీలు వేల కోట్ల రుణాలను పొందారు. ఇక ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటిదాకా రూ.1,052.42 కోట్ల సొమ్మును పీఎన్‌బీ, ఇతర బ్యాంకులకు అప్పజెప్పినట్టు ఈడీ వర్గాలు చెప్తున్నాయి.

త్వరలో ఎంఎస్ఎంఈ పాలసీ

జయేశ్ రంజన్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): టెక్నాలజీని అధునీకరించడం తోపాటు ఉత్పత్తిని మరింత పెంచేందుకు దోహదపడే విధంగా నూతన ఎంఎస్ ఎంఈ పాలసీని త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. సాంకేతికతను మెరుగుపర్చేందుకు ద్రవ్యపరమైన మద్దతునిచ్చే మొదటి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుందని సీఐఐ ఆధ్వర్యంలో డిఫెన్స్ మరియు స్పేస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. మౌలిక సదుపాయాలు, ప్రతిభ, నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను ప్రస్తావిస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో రక్షణ, ఏరోస్పేస్ రంగంలో వృద్ధిని కొనసాగిస్తున్నదని వివరించారు.

DVV
BOX OFFICE
SHIVATHANDAVAME
3వ వారం
సరిపోదా
శనివారం
SVC
NETFLIX
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30PM
SVC సుందీత ఎ/సి - ఆర్.సి.పురం
11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,10.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
11.00,2.30,6.00,9.15
PRASADలు ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
10.45,11.15,2.25,4.35
7.05,7.35,10.25,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్
12.00,3.35,7.10,10.45
PVR సంప్రదీమాల్ - పంజాగుట్ట
9.10,1.10,3.50,7.25,11.00
PVR ఇనీఆల్టిమాల్ - మాదాపూర్
10.00,1.05,4.15,7.25
10.30,11.00PM